


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 359, పేజీలు - 08

శుక్రవారం, మే 24, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# అభివృద్ధి పథంలో తెలంగాణ



## - కేంద్రంతో కలిసి పని చేస్తానన్న సీఎం

- నిమ్జ్ భూ నిర్వాసితులకు 5,612 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ
- జహీరాబాద్‌ను పరిశ్రమల గేట్‌వేగా అభివృద్ధి చేస్తామని వెల్లడి
- నారాయణఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష, నిధులు కేటాయిస్తామన్న సీఎం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జహీరాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాతో ఇందిరమ్మకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ,జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నిమ్జ్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం నుంచి రాష్ట్ర సమగ్రాభివృద్ధి వరకు పలు కీలక అంశాలపై ఆయన ప్రసంగించారు.

### - మెదక్ తో ఇందిరమ్మ అనుబంధం, నిమ్జ్ అభివృద్ధి

మెదక్ పేరు వినగానే ఇందిరమ్మ గుర్తుకు వస్తారని, చివరి శ్వాస వరకు మెదక్ ఎంపీగా కొనసాగిన గొప్ప నాయకురాలు ఆమె అని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన నిమ్జ్ అభివృద్ధిని తమ ప్రభుత్వం వేగవంతం చేసిందని తెలిపారు. నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారాన్ని పెంచామని, భూసేకరణను వేగవంతం చేశామని వెల్లడించారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెట్టడం సంతోషంగా ఉందని ఆయన ప్రకటించారు.

### - ఇందిరమ్మ ఇళ్లు, నిధుల మంజూరు

నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఈ వేదికగా ప్రకటించారు. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి, ఇళ్ల పట్టాలు ఇచ్చే బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు అవసరమైన

2లో..

## కెమెరాల ముందు మాత్రమే

# మీ రక్తం ఎందుకు మరుగుతుంది

### - మోదీకి రాహుల్ ప్రశ్నలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇటీవల అనేక ప్రశ్నలు, అనుమానాలను లేవనెత్తుతున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధాని మోదీ, కేంద్రమంత్రి జైశంకర్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు, ప్రశ్నలు సంధించారు. ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయడానికి అంగీకరించడంతో భారత ప్రతిష్ట విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. అదే సమయంలో ప్రధాని మోదీ మాట్లాడిన వీడియోను ఎక్స్‌లో షేర్ చేసిన రాహుల్ గాంధీ కెమెరాల ముందు మాత్రమే ప్రధాని మోదీ రక్తం ఎందుకు మరుగుతుందని ప్రశ్నించారు. అదే సమయంలో భారత విదేశాంగ విధానం పూర్తిగా కుప్పకూలిపోయిందని ఆరోపించారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఎవరు అడిగారని నిలదీశారు. మొదట ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్ గాంధీ మోదీ డొల్ల ప్రసంగాలు ఇక ఆపండి అని పేర్కొన్నారు. అంతేకాకుండా ఉగ్రవాదంపై పాకిస్తాన్ చేసిన ప్రకటనను మీరు ఎందుకు నమ్మారని ప్రశ్నించారు. డొనాల్డ్ ట్రంప్‌కు తలొగ్గి భారతదేశ ప్రయోజనాలను ఎందుకు త్యాగం చేశారని నిలదీశారు. ఇక కెమెరాల ముందు మాట్లాడుతున్నపుడు

2లో..

# లేఖ నాదే.. డాడీ దేవుడు

## - కల్వకుంట్ల కవిత క్లారిటీ

- కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని వ్యాఖ్య
- తాను రాసిన లేఖ లీక్ కావడంపై కుట్ర జరిగిందని ఆరోపణ
- పార్టీలోని కొందరు కోవర్టులే లేఖను బయటపెట్టారని అనుమానం
- లేఖలో వ్యక్తిగత అజెండా లేదని, కార్యకర్తల అభిప్రాయాలే ఉన్నాయని స్పష్టం
- పార్టీలోని లోపాలు సరిదిద్దుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని హితవు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దేవుడని ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్నారు. కేసీఆర్ కు రెండు వారాల కిందట లేఖ రాసిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. లేఖ రాయడంలో వ్యక్తిగత ఏజెండా లేదని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలే చెప్పానన్నారు. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో తెలియదన్నారు. అది పెద్ద కుట్ర అని పార్టీలో ఉన్న కోవర్టుల వల్లనే ఇలా బయటకు వచ్చిందన్నారు. కేసీఆర్‌కు తాను ఎప్పుడూ లేఖలు రాస్తూంటానన్నారు. పాజిటివ్, నెగటివ్ ఎప్పుడూ లెటర్స్ రాస్తుంటానని తెలిపారు. దాన్ని ఎవరూ లీక్ చేశారో తెలియదని కేసీఆర్ కూతుర్ని నా లేఖకే ప్రైవసీ లేదని ఎవరు లీక్ చేశారనే విషయం బయటకు రావాలన్నారు. నా లెటర్ పట్టుకుని కాంగ్రెస్,

2లో..

## సమష్టిగా

# పని చేస్తాం

### - తెలుగు రాష్ట్రాల సివిల్ సప్లై మంత్రుల సమావేశం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత

2లో..

# గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- సముద్రంలోకి వెళ్లే నీళ్లతోనే బనకచర్ల
- 2027కే పోలవరం పూర్తి
- ఢిల్లీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ కు బనకచర్ల ప్రాజెక్ట్ గేమ్ చేంజరని ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నారు. సముద్రంలోకి వృధాగా వెళ్లే నీటినే తాము మళ్లిస్తామని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు వరుసగా కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. సమావేశాల వివరాలను మీడియా సమావేశంలో ప్రకటించారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి రాగానే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 80వేల కోట్ల ఖర్చు అవుతుందని 290 టీఎంసీల నీటిని మళ్లించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఇప్పుడు రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్ల పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో పెట్టిపోయిందన్నారు. గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ ఉండేలా చేయాలనుకుంటున్నానని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం కేటాయింపు కోసం కేంద్ర ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చించానని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో పది వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ పెట్టాల్సి ఉందన్నారు. 20 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్, బీసీ వినియోగదారులకు సబ్సిడీ యాక్సెస్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10,000 రూఫ్‌టాప్ యూనిట్లను సాధించడం తమ లక్ష్యంగా స్పష్టం చేశారు. కేంద్రం మద్దతుతో, ఇంధన ఖర్చులను

2లో..

# హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

### - అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం
### - కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఏర్పాటు - వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం) తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని

2లో..

## ఉగ్రవాదంపై పోరులో

2లో..

# భారత్‌కు అండగా జర్మనీ

### - ఆత్మరక్షణ హక్కును గౌరవిస్తామని స్పష్టీకరణ



## హైదరాబాద్‌లో

2లో..

# కరోనా కలకలం

### - తాజాగా కేసు నమోదుతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ




# ఎవరిని నమ్మాలీ.?

### - నమ్మకద్రోహం చేసిన వారికి నో ఎంట్రీ
### - గేట్లు క్లోజ్ అయినట్లే?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాను నమ్మిన వాళ్లే తనను మోసం చేశారన్న అభిప్రాయంలో ఉనట్లుంది. ఆయన వ్యవహారశైలి చూస్తుంటే అదే అర్ధమవుతుంది. తాను నమ్మి పదవులు ఇచ్చిన వారంతా కష్టకాలంలో వదలి పెట్టి వెళ్లిపోతున్న విషయాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అలాగని వారిని ఆపేందుకు ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. అందుకు ఇగో అడ్డువస్తుంది. వెళ్లేవారిని

2లో..

## హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్

# గుర్తిస్తున్నాం

- సమీర్ ఉగ్రకుట్ర కేసులో కొనసాగుతున్న దర్యాప్తు
- కొత్తగా ఉగ్రముఠా ఏర్పాటు ప్రయత్నం విఫలం
- తెలంగాణలో ఇప్పటిదాకా 300 మంది మావోయిస్టుల లొంగుబాటు
- మావోయిస్టులు లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సమీర్ ఉగ్ర కుట్ర కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందని డీజీపీ జితేందర్ వెల్లడించారు. రాష్ట్రంలో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి ఆయన కీలక విషయాలు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో స్లీపర్ సెల్స్‌ను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నామని ఆయన

2లో..

## జూబ్లిహిల్స్‌లో రెండెకరాల

# పార్క్ స్థలానికి విముక్తి

### - కబ్జా చెర నుంచి కాపాడిన హైడ్రా



**హైదరాబాద్** హైదరాబాద్ లో కబ్జాదారుల నుంచి భూములకు విముక్తి ప్రసాదిస్తోంది హైడ్రా. ఇటీవల పోలీస్ స్టేషన్ ప్రారంభించడంతో పాటు రెండు వందల మంది డ్రైవర్లను కూడా రిక్రూట్ చేసుకుంది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినట్లుగా తమ దృష్టికి వస్తే విరుచుకుపడుతోంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద ఓ వ్యక్తి.. పార్క్ తో పాటు

2లో..

## ఆస్ట్రేలియాలో

# వరద బీభత్సం

### - నలుగురి మృతి, జలదిగ్బంధంలో 50 వేల మంది

2లో..



# సైనికులకు నివాళులర్పించిన ఉపాధ్యాయులు

**- ఆపరేషన్ సింధూర్ విజయవంతం**

**- వీరమరణం పొందిన జవాన్లకు ఘన నివాళులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు జరుగుతున్న వృత్తి శిక్షణలో భాగంగా ఉదయం ప్రార్థన సమయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.వేములవాడ అర్బన్ మండలంలోని ఉపాధ్యాయులు అందరూ 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైన సందర్భంగా భారత సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధాల్లో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ, మండల రిసోర్స్ పర్సన్లు కమలాకర్ రెడ్డి, చక్రపాణి, రామచంద్రం, సదానందం, రాజు, కిషన్, వెంకటేశం, నిర్మల, శిక్షణ ఆర్గనైజర్ బొజ్జ కృష్ణ, పట్టణ సీఆర్పీ ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# చల్మెడలక్ష్మీ నరసింహా రావు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని, మేడిపల్లి మండలం,కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ధ్యానవెల్లి అభిలాష్ వివాహం శుక్రవారం జగిత్యాల లోని సుమంగళి గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సీనియర్ నాయకులు అజిత్ రావు, జలపతి రెడ్డి, గజి పాషా, వెంకటేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతలతో పాటు

# నేర నివారణపై ప్రత్యేక దృష్టి

**- పోలీస్ వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంచేలా కృషి చేస్తా**

**- బోయినపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ : ఎన్. రాజ్ కుమార్**




బోయినపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్. రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ప్రజలతో సఖ్యతతో వ్యవహరిస్తానని తెలిపారు. స్థానిక సమస్యలపై ప్రజలు నేరుగా తనను సంప్రదించవచ్చని, అందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రజల విశ్వాసాన్ని సాధించేందుకు కృషి చేస్తానన్నారు. నేరాలను జీరో స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తానని, పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటానని,యువత నేరాల వైపు మొగ్గు చూపకుండా వారికి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతలు బలోపేతం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని నూతన ఎస్సై రాజ్ కుమార్ వెల్లడించారు.

## భారత మాతకు గౌరవంగా...

# "ఆపరేషన్ సింధూర్"

**- "ఆపరేషన్ సింధూర్" కు మద్దతుగా భాజపా ఆధ్వర్యంలో తిరంగ యాత్ర**

**- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**

**- తిరంగయాత్రకు విశేష స్పందన**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో శుక్రవారం పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగ యాత్ర వైభవంగా ముగిసింది. వేములవాడ నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున కార్యకర్తలు,పట్టణ ప్రజలు పాల్గొనడంతో యాత్ర విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపి,మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ,ఎమ్మెల్యే కంటెస్టడ్ పర్సన్ చెన్నమనేని వికాస్ బాబు,భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రూరల్–అర్బన్ అధ్యక్షులు, చందుర్తి మండల అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ యాత్ర "ఆపరేషన్ సిందూర్"కి మద్దతుగా, భారత సైన్యానికి అండగా, ప్రధాని నరేంద్ర మోదీకి బాసటగా కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ వేములవాడ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "భారత మాతకు గౌరవం, సైనికుల సాహసానికి మద్దతు తెలియజేయడంలో ప్రతి ఒక్కరికీ పాత్ర ఉంది. ఈ యాత్ర దేశభక్తిని చాటిచెప్పే ప్రస్థానం" అని,ఈ యాత్ర యువతలో జాతీయం, దేశభక్తి భావాలు పెంపొందించేందుకు సహకరిస్తుందన్నారు.

# 29 నుంచి దోస్త్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్ :** తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం దోస్త్ – 2025 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల గడువు ముగిసింది. మరోవైపు వెబ్ ఆప్షన్ల గడువు కూడా పూర్తి కానుంది.మరికొన్ని గంటలు మాత్రమే ఉండటంతో? రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.దోస్త్ ఫస్ట్ ఫేజ్ కు సంబంధించి 87వేలకుపైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లుచేసుకున్నారు. వీరిలో 50 వేలకుపైగా మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మిగిలిపోయిన విద్యార్థులు కూడా ష్ట్రబిబిజూబ://టనీబబి.ఇఅణఅ.ఐనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మే 29వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్లను కేటాయించనున్నారు.దోస్త్ 2025 ఫస్ట్ ఫేజ్ లో సీట్లు పొందే విద్యార్థులు మే 30వ తేదీ నుంచి ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. ఈ గడువు జూన్ 6వ తేదీతో ముగుస్తుంది. సీటు పొందిన కాలేజీలో రిపోర్టింగ్ చేయకపోతే? వారి సీటు రద్దు అవుతుంది. మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుంచి ప్రారంభవుతాయి.దోస్త్ ఫస్ట్ ఫేజ్ లో సీటు పొందే విద్యార్థులు ష్ట్రబిబిజూబ://టనీబబి.ఇఅణఅ.ఐనీల.తిని/లివశ్రీఇనీఎవ.టనీ వెబ్ సైట్ నుంచి అలాట్ మెంట్ కాపీని పొందవచ్చు. ఈ కాపీతో పాటు విద్యా అర్హత పత్రాలను సంబంధిత కాలేజీలో సమర్పించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.తెలంగాణ దోస్త్ 2025 రెండో విడత కింద మే 30 నుంచి జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇక మూడో విడత ప్రక్రియ జూన్ 13 నుంచి షురూ అవుతుంది. ఇందుకు జూన్ 19వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు ఉంటుంది.ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశం కోసం దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కాలేజీలను ఎంచుకోవాలి. వారి స్కోర్, రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. దోస్త్ రిజిస్ట్రేషన్ల ద్వారా తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ, కాకతీయ యూనివర్శిటీ, పాలమూరు, మహాత్మగాంధీ, తెలంగాణ వర్శిటీ,చాకలి ఐలమ్మ, శాతవాహన వర్శిటీల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలను కల్పిస్తారు.

# అడగడుగునా ఉల్లంఘనలే..

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని పాతబస్తీ గుల్జర్ హౌ స్ ఏసీ కంప్రెసర్ పేలిన ఘటనలో సుమారు 17 మంది అమాయకులు అగ్ని ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలిసిందే. దాంతోపాటు మైనార్దేవపల్లి చర్లపల్లి వంటి ప్రదేశాల్లోనూ వరుసగా అగ్ని ప్రమాదాలు సంభవించిన విషయం తెలిసిందే. నేపథ్యం లో నాగర్ కర్నూల్ జిల్లాలోని పట్టణ కేంద్రా ల్లో ప్రైవేటు పాఠశాలలు, ఆసుపత్రులు ఇత ర కమర్షియల్ కాంప్లెక్స్ లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించకపోవడంతో ఎప్పుడు ఎ లాంటి ప్రమాదం సంభవిస్తుందో అన్న భ యాందోళన వ్యక్తం అవుతుంది.ఆయా ము న్సిపాలిటీలలో నూతనంగా నిర్మితమవుతున్న భారీ అంతస్తులు సెట్ బ్యాక్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఏవి పాటించక పో యినా వాటికి అనుమతులు ఎలా వ స్తున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయా అంతస్తుల నిర్మాణం లోనూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్, ఫర్నిచ ర్, డోర్ కర్టెన్స్, మైక్రోవేవ్స్,ప్రమాదకరమైన కెమికల్స్, ప్లాస్టిక్ వంటి వినియోగం భారీగా పెరిగిందని అనుకోని ప్రమాదం జరిగితే వెదజల్లే దుర్వాసనతో అత్యంత ప్రమా దం సంభవిస్తుందని నిపుణులు చెప్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో కమర్షియల్ కాంప్లెక్స్ ల ని ర్మాణం రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. చూపరులను ఆకట్టుకునేలా ఫర్ని చర్ కర్టన్స్, ఏసీ రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిష న్స్ ఇతర ప్రమాదకర స్థాయిలో మంటలు అంటుకునే విధమైన డెకరేషన్లు సామాగ్రి ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎండల తీవ్రత, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ఏదై నా అనుకోని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే అక్కడికి వచ్చే ప్రజలను కాపాడుకునేలా అగ్నిమాపక శాఖ విధించే నిబంధన లు మాత్రం పాటించడం లేదు. అనుమతులు పొందే క్రమంలోనే అగ్నిమాపక శాఖ నుండి ఎన్ఓసి ఉంటేనే అనుమతులిస్తామ ని చెప్పాల్సింది పోయి అందుకు తగిన ము డుపులిస్తే చాలు అనుమతులు ఇట్టే అందుతున్నాయనిఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా మారడంతో క్రమంగా ప్రైవేట్ పాఠశాలలు, కళా శాలలు, ఆస్పత్రులు, ఇతర షాపింగ్ కాంప్లె క్స్, రైస్ మిలల్స్, కాటన్ మిల్స్, రెసిడెన్షియల్ నిర్మాణాలు వేల సంఖ్యలో పుట్టుకొచ్చాయి. కానీ కేవలం 20 వాటికి మాత్రమే ఫైర్ సేఫ్టీ అనుమతులు పొందడం విశేషం. మరో పదకొండు వాటికి రెన్యువల్ కూడా చేయాల్సి ఉంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఆకాశాన్ని తాకే బిల్డింగులు ఇరుకు ఇరుకుగా ఎన్నో హంగులతో నిర్మాణం చేస్తున్నప్పటికీ సంబంధిత ఫైర్ సేఫ్టీ నిబంధనలు మాత్రం పాటించకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవి స్తుందో అన్న భయం అందరినీ వెంటాడుతుంది. జిప్లస్ ఫోర్ 15 మీటర్ల వరకు కమ ర్షియల్ కాంప్లెక్స్, జి ప్లస్ 5 రెసిడెన్షియల్ కాంప్లెక్స్ 18 మీటర్ల నిర్మాణం కోసం ఫైర్ సేఫ్టీ అధికారులు అనుమతులు తప్పనిసరి.కానీ నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు ఆకాశాన్ని తాకే అంతస్తులు అక్రమంగా నిర్మితం అవుతున్నాయి. వాటితోపాటు జనావాసాల్లో కొన్ని దుకాణదారులు కూడా ఫైర్ సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కి విషపూరితమైన పొగ కమ్ముకునే రసాయనాలు ఇతర వ్యర్థాలు బట్టలు చెప్పులు ఇతర దుకాణాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.జిల్లాలో నాగర్ క ర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తిలో ప్రభు త్వ అగ్రమాబాద్ ఫైర్ స్టేషన్ ఆఫీస్ ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉన్నాయి.

ఒక్కో స్టేషన్లో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ తో పాటు ముగ్గురు డ్రైవర్లు ఇద్దరు జంధార్ లు, మరో 10 మంది జవాన్లు చొప్పున 15 మంది ఫైర్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీటిల్లో వాటర్ టెండర్ వాహనాలతో పాటు నాగర్ కర్నూల్ ఫైర్ స్టేషన్ కార్యాలయంలో అంబులెన్స్ ఫోర్స్ వాహనం, వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు బోటు కూడా అందుబాటులో ఉంది. ఏదైనా అంతస్తు నిర్మాణం జరిగే క్రమంలోనే మున్సిపల్ అధికారు లు ఫైర్ సేఫ్టీ ఎన్ఓసి తప్పనిసరి కోరాలి అప్పుడే యాజమాన్యాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను అనుమతు లను పొందే అవకాశం ఉంది. జనం రద్దీగా ఉండే ప్రదే శాలు, షాపింగ్ కాంప్లెక్స్లు, ప్రైవేటు ఆసుపత్రులు, పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ నిబంధన లు తప్పకుండా పాటించాలని సూచిస్తున్నాం. ప్రమాదం జరిగితే సురక్షితంగా బయటపడే మార్గాలను ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

# ఇంజనీరింగ్ కనీస ఫీజు రూ.50 వేలు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో రాబోయే మూడేండ్లకు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల ఖరారు చివరి దశకు చేరింది. ఇప్పటికే మెజార్టీ ప్రైవేట్ కాలేజీల్లో ఫీజులు ఫైనల్ కాగా, కొన్నింటిపై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈసారి మినిమమ్ ఫీజును రూ.50 వేలు చేయాలనే యోచనలో అధికారులు ఉన్నారు. మరోపక్క ఫీజు అత్యధికంగా 2 లక్షలు దాటనున్నది. ఈనెలాఖరులో ఇంజినీరింగ్ ఫీజులపై స్పష్టత రానున్నది. స్టేట్ లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025?26, 2026?27, 2027?28 విద్యా సంవత్సరాలకు గానూ ఫీజులను నిర్ణయించేందుకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఇప్పటికే పలు మార్లు సమావేశమైంది. ఫీజుల ఖరారుకు టీఏఎఫ్ఆర్సీకి 157 కాలేజీలు దరఖాస్తు చేసుకోగా, ఆయా కాలేజీల పత్రాలను పరిశీలించారు.

దీంట్లో ఫీజుల ఖరారు ఓ కొలిక్కి వచ్చింది. సర్కారు కాలేజీలలో ప్రస్తుతం మినిమమ్ ఫీజు రూ.35వేలు ఉండగా, దాన్ని అలాగే కొనసాగించాలని నిర్ణయించారు. ప్రైవేటు కాలేజీల్లో మినిమమ్ ఫీజు రూ.45వేలు ఉండగా, దాన్ని రూ.50 వేలకు పెంచాలని టీఏఎఫ్ఆర్సీ ప్రతిపాదనలు రెడీ చేసింది.దాదాపూ ఇది ఖరారయ్యే చాన్స్ ఉంది. అత్యధికంగా 4 ప్రైవేట్ఇంజినీరింగ్ కాలేజీల్లో రూ. 2 లక్షలకు పైగా ఫీజులు ఉండే అవకాశం ఉంది. ఈ విషయాన్ని మేనేజ్మెంట్లతో జరిగిన సమావేశంలోనూ ఆయా యాజమాన్యాలకు తెలిపి, వారితో ఒప్పుకున్నట్టు టీఏఎఫ్ఆర్సీ అధికారులు సంతకాలూ చేయించుకున్నారు. ఇక అధికారికంగా ప్రకటించడమే ఉంది. గత బ్లాక్ పీరియడ్లో 38 కాలేజీల్లో లక్షకుపైగా ఫీజు డిసైడ్ చేశారు.ఈ సారి ఆ సంఖ్య డబుల్ అయ్యే అవకాశాలున్నాయి.

గతంలో రూ.80వేలకు పైగా ఫీజులున్న చాలా కాలేజీల్లో రూ.లక్షకు పైగా ఫీజులు ఉండే చాన్స్ ఉంది. ఇప్పటికే పలు కాలేజీలు సర్కారు పెద్దలను కలిసి.. ఫీజులు పెంచాలని విజ్ఞప్తులు చేస్తున్నాయి. 25 కాలేజీలు మినహా.. మిగిలిన కాలేజీలు భారీగా ఫీజులు పెంచాలని టీఏఎఫ్ఆర్సీకి ప్రతిపాదనలు ఇచ్చాయి. వీటిపై టీఏఎఫ్ఆర్సీ 3 సార్లు సమావేశమై.. చర్చలు చేసింది.సుమారు 40 కాలేజీల్లో ఫీజులపై కమిటీలో భిన్నాభిప్రాయాలు వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఆయా కాలేజీలపై మరోసారి సమావేశంలో చర్చించాలని డిసైడ్ అయ్యారు. అప్పటి వరకూ కాలేజీలు ఇచ్చిన వివరాలపై మరోసారి వెరిఫై చేస్తున్నట్టు సమాచారం. అయితే, ఈ నెలాఖరులోపు ఇంజినీరింగ్ ఫీజులను ఖరారు చేయాలని సర్కారు భావిస్తున్నది. టీఏఎఫ్ఆర్సీ ఇచ్చిన ఫీజుల వివరాలతో ప్రభుత్వం అధికారికంగా జీవో రిలీజ్ చేయనున్నది.

## కడప జిల్లాలో

# కరోనా నమోదు కాలేదు

**- డిఎంహెచ్వో**

**కడప** కడప జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు కరోనా కేసులు నమోదు కాలేదని డిఎంహెచ్వో నాగరాజు తెలిపారు.షేక్ గౌసిన్ మోదిన్ బీబీ అనే మహిళ దగ్గు, జలుబు, జ్వరంతో కడప రిమ్స్ కు వస్తే కోవిడ్ వార్డులో అడ్మిట్ చేశారే తప్ప, ఆమెకు కరోనా లక్షణాలు లేవన్నారు

# సొల్లు కబుర్లు చెబుతున్న జగన్

**నెల్లూరు** ఇడ్లీ, వడ అంటూ వైఎస్ జగన్ కారుకూతలు కూస్తున్నాడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. . విశాఖ ఐటీ పార్క్ లో 3.5 ఎకరాలు ఎకరా రూ. 1 కోటి చొప్పున అలాగే మరోచోట 56.30 ఎకరాలు రూ. 50 లక్షల చొప్పున ఉర్సాకు కేటాయించారు. ఇది తెలుసుకోకుండా.. బెంగళూరు యలహంకలో విశ్రాంతి తీసుకుంటూ.. అప్పుడప్పుడు ఏపీకి వచ్చి సొల్లు కబుర్లు చెప్పి జగన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్** జూబ్లిహిల్స్ లోని పెద్దమ్మగుడి పక్కన నాలా పైన ఆక్రమణలను హైడ్రా సిబ్బంది కూల్చివేసారు. శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి కూల్చివేతలు కొనసాగాయి. నాలా పై నిర్మించిన నిర్మాణాలను, షెడ్లు.. కూల్చివేసారు. నాలా ను ఆక్రమించి నిర్మించినట్లు గుర్తించిన హైడ్రా, 500 గజాలకు పైగా స్థలంలో నిర్మాణాలను కూల్చివేసింది.

## బీఆర్ఎస్, బీజేపీది

# లోపాయికారి ఒప్పందం

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్** కవిత నేరుగా పార్టీ అధ్యక్షుడిని విమర్శలు చేశారు.. 2001 నుండి పార్టీలో ఉన్నవారిని ఎందుకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు, బీజేపీ పై సరైన విమర్శలు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్ హరీష్ రావు లు ఎందుకు మాట్లాడడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. గతంలో తెలంగాణ సగటు మనిషికి ఉన్న అనుమానం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు బలీయంగా నిజ నిర్ధారణ జరిగే విధంగా కవిత లేఖ ఉంది. కవిత అడిగిన ప్రశ్న కాంగ్రెస్ పార్టీ ,బీఆర్ఎస్ పార్టీలోని కొంత మంది బీజేపీ తో ఎందుకు స్నేహపూర్వకంగా ఉంటున్నారు. గతంలో 10 సంవత్సరాలు కేంద్రంలో బీజేపీ తో బీఆర్ఎస్ బ ఎందుకు స్నేహంగా ఉన్నారు అని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం తప్పు చేస్తున్న కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ఈరోజు కవిత అడుగుతున్నారు దానికి జవాబు చెప్పాలి. ప్రజాస్వామ్యానికి అవకాశం లేని పార్టీ బీఆర్ఎస్ ..సొంత పార్టీ అధ్యక్షుడు కూతురు సామాన్య కార్యకర్తలకు కలవడం లేదు..ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు..కార్యకర్తల కష్టాలు పంచుకోవడం లేదు.. అంతపెద్ద సభలో 2001 నుండి పార్టీ లో ఉన్న సీనియర్ లకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు అని లేఖ లో లేవనెతిన అంశాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,పార్టీ ట్రబుల్ షూటర్ అని చెప్పే హరీష్ రావు , అధ్యక్షుడు కేసీఆర్ సమాధానం చెప్పాలి. మేము ముందు నుండి చెప్తున్నాం బీజేపీ బీఆర్ఎస్ వేరువేరు కాదు.. ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగా వ్యవహరిస్తున్నారు.. దీనికి కవిత రాసిన లేఖ ఆధారం. బీజేపీ నాయకత్వం కూడా సమాధానం చెప్పాలి. బీజేపీ తో లోపాయికారి ఒప్పందం ఉంది. మొన్న హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నామినేషన్ వేస్తే బీఆర్ఎస్ మద్దతు ఇస్తామని చెప్పారు.. బీజేపీ లో ఉన్న బీఆర్ఎస్ వ్యతిరేకులు.. లో ఉన్న బీజేపీ వ్యతిరేకులు అలాంటి అవకాశం ఇవ్వలేదు.. వారి రహస్య ఒప్పందం అమలు జరగలేదు. ఇది ఆ ఒక్కరోజే కాదు పార్లమెంట్ ఎన్నికల్లో చేతులెత్తిసి పార్టీని బీజేపీ కి సరెండర్ చేశారు..ఆరోజు మేము మాట్లాడితే రాజకీయ విమర్శలు అన్నారు. కవిత నేరుగా అడుగుతున్నారు బీజేపీ ప్రత్యామ్యం అని ఎదుగుతున్న సందర్భంలో మనమే సరెండర్ చేస్తున్నాం అని అడుగుతున్నారు. బీజేపీ నాయకత్వం ,బీఆర్ఎస్ స్పందించాలి. బీజేపీ అధ్యక్షుడు గా బండి సంజయ్ ఉన్నప్పుడు బీఆర్ఎస్, బిజెపి రాజకీయ అగ్రిమెంట్ ప్రకారం కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. కిషన్ రెడ్డి కేసీఆర్ ప్రతిపాదించిన అధ్యక్షుడు కాదా.. అని కేసీఆర్ బీజేపీ స్పందించాలి. దేశ బడ్జెట్ లో తెలంగాణ కు రూపాయి ఇవ్వకపోతే , విభజన హామీలు అమలు కాక,సీలేరు ప్రాజెక్ట్ ఎత్తుకుపోతే ఎందుకు మౌనంగా ఉన్నారు.. రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. దానినీ డైవర్షన్ చేయడానికి కేటీఆర్ చిట్ చాట్ చేశారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక పై ఈడి పేరుతో వేధింపులు జరుపుతున్న కేసు. ఇది బీజేపీ వేధింపు కార్యక్రమమని అన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో

# మంత్రి పొన్నం పర్యటన

**సిద్దిపేట** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కాసేపు ద్విచక్ర వాహనంపై తిరుగుతూ డ్రైనేజీ సమస్యను సందర్శించారు. పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తాలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి ముంపుకు గురైన దుకాణాలను, నాళాలను పరిశీలించారు. సమస్యను గురించి దుకాణదారులు, స్థానికులతో మాట్లాడారు. సత్వరమే వర్షపు నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలంటూ హైవే కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బస్వాపూర్, పందిళ్ల బ్రిడ్జ్, హుస్నాబాద్ పట్టణంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని హైవే అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఒకవేళ ఇదేవిధంగా జాప్యం చేస్తే కాంట్రాక్టర్ పై అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. వర్షపు నీరు ఇండ్లలోకి, దుకాణాలలోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించామని, కొంత ఇబ్బంది జరిగిన ప్రజలు సహకరించాలని కోరారు

# జూలూరులో కలెక్టర్ పర్యటన



**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు పిఏసి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేసారు. జాలి మిషన్ పనిచేయటం లేదని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు జాలి మిషన్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తిప్పన్నపేటలో

# రైతులు ఆందోళన

**జగిత్యాల** జగిత్యాల రూరల్ మండలం తిప్పన్న పేట గ్రామంలో రైతులు రోడ్డెక్కారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షానికి తడుస్తుందని ఆందోళన కు దిగారు. వడ్లబస్తాలు రోడ్డుకు అడ్డంగా పెట్టి, మొలకెత్తిన ధాన్యంతో నిరసన తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేసారు. ధర్మపురి–జగిత్యాల జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. నెల రోజులు గడిచినా ధాన్యం కొనుగోలు చేయట్లేదని ఆందోళనకు దిగారు. అధికారులు హామీ ఇచ్చేవరకు కదిలమని భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులు ట్రాఫిక్ ను డైవర్ట్ చేసి రైతులను సమదాయించారు.

# మంత్రి శ్రీధర్ బాబు పై పుట్ట మధు ఆరోపణలు మానుకోవాలి



మంథని( ప్రశ్న న్యూస్) తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు పై మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆరోపణలు సరికావని పెద్దపెల్లి జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా మైనార్టీ సెల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అక్బర్ ఆలీ, జమీల్ అహ్మద్ లు మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండించారు. గురువారం కాలేశ్వరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు చూస్తే చాలా విడ్డురంగా ఉందని అన్నారు. రాజకీయంగా వ్యక్తిగతంగా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవాలి కానీ, ఐఏఎస్ దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు. మంథనిలో గతంలో ఎమ్మెల్యే గా పనిచేసిన చంద్రుపట్ల రాంరెడ్డి తన ప్రత్యర్థుల గురించి వ్యక్తిగత జీవితంగా ఎన్నడూ మాట్లాడలేదని రాజకీయ విమర్శలు చేశారని వారిని చూసి జ్ఞానోదయం కలగాలని అన్నారు. ప్రభుత్వం సరస్వతి పుష్కరాల కొరకు అధిక నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటే లక్షలాధి మంది భక్తులు వచ్చి పుష్కర స్నానాన్ని ఆచరిస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావు, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు ఏజాజ్, ముత్తారం మండల మైనార్టీ అధ్యక్షులు వాజిద్ పాషా ,వసియొద్దీన్ , యండి వలి, యండి నజీర్, మహబూబ్, అంతర్జాతీయ అవార్డు గ్రహీత ఖాజా మొయినోద్దీన్, ఖాజా మజారోద్దీన్, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు పుష్కర సమయంలో సమ్మె సరికాదు

**-కరీంనగర్ జిల్లా కంటే 500ల వేతనం ఎక్కువ ఇస్తున్నాం**

**-అర్హులైన డ్రైవర్లతోనే బస్సులు నడిపిస్తున్నాం**

**- యజమానుల సంఘం మంథని అధ్యక్షుడు మల్లయ్య**




మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలోని కాలేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సమయంలో ఆర్టిసి అద్దె డ్రైవర్లు సమ్మె చేయడం మంచిది కాదని ఆర్టీసీ అద్దె బస్సు యజమానుల సంఘం మంథని అధ్యక్షుడు ఈ మల్లయ్య పేర్కొన్నారు శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్బులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అద్దె బస్సు డ్రైవర్లకు ఎక్కువ జీతాలు ఉన్నాయని అయినప్పటికీ కరీంనగర్ జిల్లా కంటే మంథని అద్దె బస్సు డ్రైవర్లకు 500 రూపాయలు నగదు ఎక్కువ ఇచ్చుకుంటూ తాము జీతాలు ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు పుష్కరాలను ఆసరాగా తీసుకుని మంథనిలో సమ్మె చేయడం పద్ధతి కాదని ఇటు ప్రజలను పార్టీ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయవద్దని వారు పేర్కొన్నారు. అగ్రిమెంట్ ప్రకారం తాము కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు ఇచ్చే వేతనం కంటే 500 రూపాయలు తాము ఎక్కువ చెల్లించి ఇస్తామని దానికి అంగీకరించి డ్రైవర్లు సమ్మె విరమించుకోవాలని వారు అన్నారు. ఎవరో చెప్పిన మాటలు విని ప్రజలను ప్రయాణికులను తమను ఇబ్బందులకు గురి చేయవద్దని వారు అన్నారు. ప్రస్తుతం తాము అర్హులైన డ్రైవర్లతోని బస్సులు నడుపుతున్నామని ఆటో డ్రైవర్లతో తాము బస్సులు నడిపించడం లేదని బస్సులు డిపో నుండి తీసే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ఇతర టెస్టులు చేసిన తర్వాతే బస్సులను బయటికి పంపుతారని ఇది వారికి తెలిసినప్పటికీ కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని వారు పేర్కొన్నారు విమర్శలకు పోకుండా ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా అగ్రిమెంట్ ప్రకారం తాము డ్రైవర్లకు జీతాలు చెల్లిస్తామని వెంటనే వారు అద్దె బస్సులను నడిపేందుకు రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జి. రామకృష్ణారెడ్డి, విజేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, నరసయ్య, రమేష్, మధుకర్ రెడ్డి, అనిల్ సందీప్,నరసింహారెడ్డి, సునీల్ లు పాల్గొన్నారు.

# మంథని బస్ స్టాండ్ ప్రాంగణన్ని సందర్శించి ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్న.

**బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని (ప్రశ్న న్యూస్) ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల సందర్భంగా మంథని బస్ స్టేషన్లో ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాళేశ్వరం ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన టెంట్ కూలిపోయి వర్షం నీటితో బస్ స్టాండ్ ప్రాంగణం నిండిపోయి ఉన్న ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా అధికారులు ఉన్నారని ఇప్పటికైనా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని బస్ లకు ఇబ్బంది లేకుండా వేరే జిల్లాల నుండి బస్ లు తెప్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారితో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతారవేని క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఓబీసీ మండల అధ్యక్షుడు రేపక శంకర్, మండల నాయకులు విష్ణు, శంకర్, సంతోష్, జెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలు తెర పైకి

**- బోర్డు మీటింగ్ లో బిల్డింగ్ బైలాస్ రూపకల్పనలో మార్పులు**

**- కంటోన్మెంట్ లో భారీ క్రీడ మైదానానికి గ్రీన్ సిగ్నల్**

**- గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు, అదే స్థాయిలో "8 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్"**

**- స్పోర్ట్స్ అథారిటీ లో"త్రీ సభ్య కమిటీ ఉండాలి ఎమ్మెల్యే**

**నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు,రిజర్వాయర్లు కోసం స్థలం ఇస్తే నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**అభివృద్ధికి మేము సిద్ధం, స్థలాలు ఇవ్వండి ప్లీజ్. పార్టీలు పక్కకు పెట్టి పని చేద్దాం**








కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ హాట్ హాట్ గా కొనసాగింది.ముఖ్యంగా బోర్డు అజెండాలో మొదటి అంశం బిల్డింగ్ బైలాస్ పై రక్షణ మంత్రిత్వ శాఖ అభ్యంతరాలు సమావేశంలో చీఫ్ కంటోన్మెంట్ ప్లానర్ ఉమాశంకర్ వెల్లడించారు.కంటోన్మెంట్ పరిధిని నాలుగు జోన్లుగా పేర్కొన్నారు.కంటోన్మెంట్ బోర్డు బిల్డింగ్ బైలాస్ కళ గత తొమ్మిది దశాబ్దాల నాటి నుంచి నేటి వరకు రక్షణ మంత్రిత్వ శాఖ కొర్రీలతో పక్కకు పెడుతూ వస్తుంది. అలాగే తాజాగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ నూతన బిల్డింగ్ బైలాస్ రూపకల్పన చేసి ఎంఓడికి పంపిన విషయం విధితమే!కానీ పలు అంశాలపై అభ్యంతరాలు ఉన్నాయని తిరిగి పంపడంతో కథ మొదటికి వచ్చింది. అయిన కూడా పట్టు వదలని విక్రమార్కుడు లాగా సిఇవో మధుకర్ నాయక్ ఉన్నారు. నిన్నటి సమావేశంలో ఆయనతో పాటు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు కూడా పట్టుదలతో ఉండడంతో త్వరలో బిల్డింగ్ బైలాస్ కు మోక్షం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ప్రతిపాదనలు రావడంతో కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజల్లోను,అధికారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.కానీఅన్నీ బాగున్నాయి కాలనీలో నిర్మాణాలు, వ్యాపార సముదాయాలకు పెద్ద పీఠం వేశారు.కానీ ఎక్కడ కూడా అపార్టుమెంట్లు మాటే లేదు.అంటే రక్షణ మంత్రిత్వ శాఖ మొదటి నుంచి సింగిల్ యూనిట్ అంటూ అనుమతులు ఇస్తున్న విషయం అందరికి తెలిసిందే!ఇప్పుడు కూడా అపార్టుమెంట్లు నిర్మాణాలకు నిరాకరించినట్లే.అలాగే కంటోన్మెంట్ బోర్డు బిల్డింగ్ బైలాస్ ను సరి చేస్తూ ప్రతిపాదనలు పంపాలని ఎంఓడి గతంలో అడిగింది.దీంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ జిహెచ్ఎంసి, కంటోన్మెంట్, జేఎన్ టీయూ, హెచ్ఎండీఏ, సీఎస్ఐటిలకు చెందిన పది మంది ఉన్నతాధికారులతో ఎక్స్ ఫర్ట్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిందే.నిన్న జరిగిన బోర్డు సమావేశంలో మార్పులు చేర్పులు చేసిన పిమ్మట ఇక నూతన బిల్డింగ్ బైలాస్ పై రక్షణ మంత్రిత్వ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆమోద ముద్ర పడుతుందని అందరు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. బోర్డు అధ్యక్షుడికి ఎమ్మెల్యే విజ్ఞప్తి: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు మౌళిక సదుపాయాల కల్పనలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని, మంచి నీటి సరఫరా రెండు, మూడు రోజులకొకసారి వస్తున్నాయి. లక్షల జనాభా కల్గిన బోర్డు.పాఠశాలలు,కళాశాలలు, సామాజిక భవనాలు లేకపోవడం నిజంగా శోచనీయమని ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమావేశంలో ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయమై రక్షణ మంత్రిత్వ శాఖ భూములు కేటాయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం "ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, రిజర్వాయర్లు కోసం నూతన నిర్మాణాలకై నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం రెడీగా ఉన్నట్లు ఎమ్మెల్యే సమావేశంలో పేర్కొన్నారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏ సమస్యలు ఉన్న తీర్చడానికి మేము సిద్ధం అంటున్నారు ఎమ్మెల్యే. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న యువత జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా పేరు గాంచిన విషయం గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దోబిగట్ మైదానంలో సుమారు "8"ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను "23:50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు ఎమ్మెల్యే.ఈ గొప్ప కార్యక్రమానికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ సమన్వయం తోనే సాధ్యమైందన్నారు. అదిగాక బోర్డు పరిధిలో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం బోర్డులో సరఫరా అవుతున్న:5:9 ఎంజిడి ని మరో "1"ఎంజిడి పెంచి మొత్తం "6:9 ఎంజిడి నీటిని విడుదల చేస్తుంది.అయిన కూడా మరో రెండు లేక మూడు ఎంజిడి లు పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న స్టోర్ చేసుకునేందుకు రిజర్వాయర్లు లేక ఇబ్బందులు ఎదురౌతున్నాయి.అందుకనే నిన్నటి బోర్డు సమావేశంలో బ్రిగేడియర్, బోర్డు అధ్యక్షుడుని స్థలాలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఓవర్ హెడ్ ట్యాంకులు, పంపు హౌస్ లు,రిజర్వాయర్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.ఈ విషయం పై సాక్షాత్తు సిఎం రేవంత్ రెడ్డినే వాటర్ వర్క్స్ ఎండీతో చర్చించిన విషయం ఎమ్మెల్యే విలేకరులతో పంచుకున్నారు. అలాగే బోర్డు పరిధిలో మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారు.ప్రస్తుతం ఏ చిన్న శుభ కారిక్రమాలు చేసుకోవాలన్న లక్షల రూపాయలు వెచ్చించాల్సిన

పరిస్థితి నెలకొంది.అందుకనే రక్షణ మంత్రిత్వ శాఖ భూములు కేటాయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. సివిల్ మెంబర్ సమావేశం: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు దినదినాభివృద్ధి చెందుతుందని నామినేటెడ్ సభ్యులు భానుక నర్మదా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బోర్డు నిధులు "5"కోట్లతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.అలాగే గతంలో మాటలు కోతలు దాటాయి కానీ అతడు అభివృద్ధి చెందలేదన్నారు.బోర్డుకు చెందిన "సీ"ల్యాండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ రావడం చాలా శుభపరిణామం అని, ఇది కేవలం స్థానిక ఎమ్మెల్యే, బోర్డు సిఇవో కృషి వల్లనే సాధ్యమైంది.అదిగాక కంటోన్మెంట్ బోర్డు ప్రజల చిరకాల కోరిక బిల్డింగ్ బైలాస్ ఆమోదం.అది కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్,బీ.ఎన్.శ్రీనివాస్,ధనుంజయ చారి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త శ్రీనివాస్ పై ఆరోపణలు మానుకోవాలి




మంథని ( ప్రశ్న న్యూస్) సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పై చౌకబారు ఆరోపణలు చేయడం తగదని పుట్టపాక మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి తిరుపతిరెడ్డి, వార్డు సభ్యుడు కన్నూరి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నూరి సదానందం, కన్నూరి సుదర్శన్ లు పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుట్టపాక మాజీ సర్పంచ్ రొడ్డ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, కొండ రవీందర్ లు ప్రెస్ మీట్ పెట్టి కొత్త శ్రీనివాస్ పై చౌకబారు ఆరోపణ చేయడానికి తీవ్రంగా ఖండించారు. కొత్త శ్రీనివాస్ తండ్రి 35 సంవత్సరాలు సింగరేణిలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చిన డబ్బులతో పాటు బ్యాంకులో రూ. 35 లక్షల రుణం తీసుకొని ఇల్లు నిర్మించుకున్నాడు తప్ప ఎవరి బిక్ష కాదని వారు పేర్కొన్నారు. కొత్త శ్రీనివాస్ పుట్టపాక సర్పంచ్ గా, ఎంపీటీసీగా, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నో పదవులను అలంకరించి 2000 సంవత్సరం నుండే ఫోర్ వీలర్ వాహనాలను వాడుతున్నాడని, ఇప్పుడు కొత్తగా ఫోర్ వీలర్ వాహనాలు కొనుక్కున్నది ఏమీ లేదని బిఆర్ఎస్ నాయకులు గ్రహించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించి మాజీ సర్పంచి రోడ్డ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్ లు భూమిర్వాసితుల నుండి ఒక్కొక్క వ్యవసాయ బోరుకు రూ. 25 వేలు ఇంటికి రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం ఇప్పిస్తానని వంద మంది దగ్గర లక్ష రూపాయల వరకు వసూలు చేసి నష్టపరిహారం ఇప్పించకుండానే చేతులెత్తేసారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కొత్త శ్రీనివాస్ పై చౌకబారు ఆరోపణలు మానుకోవాలని లేని పక్షంలో మంథని అంబేద్కర్ చౌక్ లో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు.

# పదోన్నతులు కృషి..! గౌరవానికి సూచిక...!!

**- జిల్లా ఎస్పీ: మహేష్ బి. గితే**

**- ఎస్సైలుగా పదోన్నతి పొందిన ముగ్గురు ఏ.ఎస్సై లకు ఎస్పీ శుభాకాంక్షలు**




వేములవాడ, (బోయినిపల్లి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు పోలీస్ సిబ్బందికి పదోన్నతులు లభించిన నేపథ్యంలో రాజన్7సిరిసిల్ల జిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పదోన్నతులు కృషికి,గౌరవానికి సూచిక అని, పదోన్నతులు ఒక అధికారికి మరింత బాధ్యతను కల్పిస్తాయని,ఇది కేవలం హెూదా మార్పు కాదు, జీవనశైలిని మార్చేలా ఉత్తేజం కలిగించే పరిణామం," అని పేర్కొన్నారు.ప్రస్తుతం ఏఎస్ఐలుగా పనిచేస్తూ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన శంకర్ (సిరిసిల్ల టౌన్), లక్ష్మతి (వేములవాడ రూరల్), మోతీరాం (బోయినిపల్లి) లను ఎస్పీ స్వయంగా అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే వారికి తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని తెలిపారు. పదోన్నతులు పొందిన సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలు అందించాలని కోరారు.ఎస్పీ అభినందనలు పోలీస్ సిబ్బందిలో నూతన ఉత్తేజం నింపాయని పలువురు పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# నిఘా నేత్రాల ఆధారంగా దొంగ అరెస్ట్

**- 48.47 గ్రాముల బంగారం స్వాధీనం**

**- సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : కృష్ణ**

**- సిరిసిల్ల టౌన్ పోలీసుల చాకచక్యానికి దొంగ బుక్..! రిమాండ్‌కు తరలింపు...!!**







**సిరిసిల్ల/బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద జరిగిన బంగారు ఆభరణాల దొంగతనానికి సంబంధించి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు జరిపిన సిరిసిల్ల టౌన్ పోలీసులు నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.ఆయన తెలిపిన కథనం ప్రకారం,జిల్లాలోని బోయినిపల్లి మండలం,జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన కొమురయ్య అనే వ్యక్తి తన భార్యతో కలిసి ఈనెల 12న సిద్ధిపేటలో బంధువుల పెళ్లికి వెళ్తుండగా, సిరిసిల్ల బస్టాండ్‌లో ఆగిన సమయంలో, ఆమె హ్యాండ్ బ్యాగ్‌లోని బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని గుర్తించారు. నిందితుడు వేల్పుల రాజేశ్వర్ రెడ్డి (31), పాల్వంచ మండలం,ఆరేపల్లి గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు.అతడిని పెద్ద బజారులోని శివాలయం వద్ద అదుపులోకి తీసుకొని, అతడి వద్ద నుండి 48.47 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

**- స్వాధీనం చేసుకున్న ఆభరణాలు:**

- బంగారు నల్లపూసల తాడు
- బంగారు చెవుల కమ్మలు (జత)
- బంగారు వంక ఉంగరం
- బంగారు చైన్ గల డబ్బ

**-ప్రజలకు సూచనలు:**

- బస్టాండ్‌లాంటి రద్దీ ప్రదేశాల్లో బంగారంతో ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలి.
- మహిళలు బంగారు ఆభరణాలతో బయటకు వెళ్లేటప్పుడు తోడు వ్యక్తిని తీసుకెళ్లడం మంచిది.
- అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన సందర్భంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమమని సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ సూచించారు.

## 21వ వార్డులో హర్షాతిరేకంగా దువ్వ విజయ్-రేణుక దంపతుల పెళ్లిరోజు వేడుక





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ శాఖ భాజపా కోశాధికారి,ప్రముఖ వ్యాపారవేత్త దువ్వ విజయ్-రేణుక దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా జరుపుకున్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు ప్రజలు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య హర్షాతిరేకాలతో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి,వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ,వేములవాడ పట్టణాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు వారి దంపతులకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి, ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దువ్వ విజయ్ మాట్లాడుతూ %-% "ఈ ప్రత్యేక రోజు మా జీవితంలో మరపురానిదిగా నిలుస్తుంది. మాతో కలిసి ఆనందం పంచుకున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. బీజేపీ పట్ల నమ్మకంతో, ప్రజల పట్ల సేవాభావంతో ముందుకు సాగుతున్నాం. ఇకపై మరింత చురుకుగా ప్రజల అభ్యున్నతికి పని చేస్తాం," అని పేర్కొన్నారు. ఈ వేడుకలో పలువురు బీజేపీ నేతలు,వ్యాపారవేత్తలు,వార్డు ప్రజలు పాల్గొని దువ్వ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ ఘతానికి గురైనాప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** విద్యుత్ ఘాతానికి గురై నా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతు చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు స్థానికుల కథనం ప్రకారం...మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లికి చెందిన దుందిగళ్ల లింగం(53) ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో అత్వెల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన ఉన్న ప్రైవేట్ స్థలం వద్దకు వెళ్లాడు. వెంఛర్‌గా అభివృద్ధి చేస్తున్న ఆ స్థలంలో ఉన్న తాత్కాలిక నివాసాలకు కరెంట్ రాకపోవడంతో సంబంధీకులు ఫోన్ చేశారు. లింగం మీటర్ వద్ద పరిశీలించిన అనంతరం త్రీఫేజ్ కరెంట్‌కు ఒక ఫేజ్ కరెంట్ రావడం లేదని గుర్తించాడు. ఆ స్థలం ప్రహరీకి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద త్రీఫేజ్ కోసం కనెక్షన్ ఇవ్వాలని పైకి ఎక్కాడు. కనెక్షన్ ఇస్తుండగా కాలుకు విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న లింగం భార్య భాగ్యమ్మ, బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని, కన్నీరుమున్నీరయ్యారు. లింగం విద్యుదాఘాతానికి గురి కాగానే మరమ్మతు కోసం పిలిచిన వారు ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మన్మథరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనపై ప్రాథమికంగా సమాచారాన్ని సేకరించారు. బాధితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## బోధనలో అత్యాధునిక సాంకేతికతను జోడించి బోధన చేయాలి : రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు నరసింహారావు

- జగిత్యాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం



**జగిత్యాల బ్యూరో(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల (పురాతన) భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరానికి రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు డా. కె నరసింహారావు సందర్శించారు. బోధనలో అత్యాధునిక సాంకేతికతను జోడించి బోధన చేయాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు డా. కె నరసింహారావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు సన్నద్ధం అయినట్లు తెలిపారు అందులో భాగంగానే ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పాఠశాలల్లో విద్యార్థులకు ఆసక్తి కలిగేలా అత్యాధునిక సాంకేతిక పద్ధతులను బోధనలో వినియోగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ రిసోర్స్ పర్సన్లు సి హెచ్ శ్రీనివాస్ రావు, చంద్రశేఖర్, రాజ్ కుమార్, దేవేందర్, జగదీశ్వర్, కృష్ణ సాయి , ఉపాధ్యాయులు బి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ గడచిన ఐదేళ్లలో ఏ అభివృద్ధి చేశాడో చెప్పాలి

**విజయవాడ** వైఎస్ జగన్ గత ఐదేళ్లలో ఏం అభివృద్ఇ చేసాడో చెప్పాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సిఎం చంద్రబాబు ను చూసి, ఆయన మీద నమ్మకంతో ఈ ఏడాదిలో ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ప్రతి ఏడాది పదిహేను శాతం అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికను సిఎం చంద్రబాబు రూపొందించారు. కేంద్ర నిధులను జగన్ వినియోగించలేకపోయారు. కనీసం గ్రామాలకు త్రాగునీరు అందించలేకపోయారు. జలజీవన్ మిషన్ ద్వారా కూటమి ప్రభుత్వం గ్రామాలకు నీరు అందిస్తోందని అన్నారు.

# మైనర్ బాలికపై పెంపుడు తండ్రి అత్యాచారం

- కూతురుపైన కన్నేసిన కాసాయుడు
- తండ్రే కాలయాముడు ఐనడు
- ఇంక ఎవ్వరిదగ్గర రక్షణ ఉంటది

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** 13సంవత్సరాల మైనర్ బాలిక పై పెంపుడు తండ్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ కు చెందిన తలారి శ్రీకాంత్ (28)ను 8సంవత్సరాల క్రితం బాధితురాలు తల్లి రెండవ వివాహం చేసుకుంది.వారు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.బాధితురాలికి ఏడు,నాలుగు సంవత్సరాలు గల ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు.కాగా పెంపుడు తండ్రి శ్రీకాంత్ మైనర్ బాలికపై కన్నేసి లైంగికంగా అనుభవించాలని నిర్ణయించుకున్నాడని పోలీసులు తెలిపారు. అప్పటినుండి బాలిక ప్రైవేటు భాగాలను తాకుతూ క్రూరమైన ఆనందాన్ని పొందేవాడని తెలిపారు.అదును కోసం ఎదురుచూస్తున్న అతనికి జనవరి 2025లో సదరు బాలిక ఆరోగ్య సమస్యల కారణంగా పాఠశాలకు వెళ్లలేదు.దీంతో పని నుండి ఇంటికి తిరిగివచ్చి భార్యను పనికి పంపి,ఇద్దరు తన పిల్లలను స్కూల్ పంపి అరుపులు ఎవరికి వినపడకుండా నోటిని మూసి బలవంతంగా ఆమెపై లైంగిక అత్యాచారం చేశాడని పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని చెబితే చంపేస్తానని బెదిరించాడని,దీంతో బాలిక ఎవరికి చెప్పలేదని పోలీసులు తెలిపారు. అప్పటినుండి అదును చూసి బాలికపై అనేకసార్లు అత్యాచారం చేశాడని తెలియజేశారు.మే 21వ తేదీన బాలిక కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో తల్లి,అత్త మేడ్చల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలిక గర్భవతిని నిర్ధారణ అయ్యింది.దీంతో అనుమానం వచ్చి వారు శ్రీకాంత్ ను నిలదీయడంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని మళ్లీ బెదిరించాడన్నారు.ఈ మేరకు బాలిక గురువారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుతో చేయడంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జ్యూడిషియల్ కస్టడీ కోసం కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.




# ఆర్ఎంపీ పిఎంపీల పై క్రిమినల్ కేసులు

## - తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్

-ఆర్ఎంపీ పిఎంపీల ఇంజెక్షన్స్ లాంటి వైద్యం చేస్తే సమాచారం ఇవ్వవలసిన వాట్సాప్ నంబర్ 91543 82727

-చట్టవిరుద్ధంగా లింగనిర్దారణ, అబార్షన్లు, పేషెంట్ లకు యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్ మందులను రాస్తున్న వైనం




జగిత్యాల బ్యూరో (ప్రశ్న న్యూస్) ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నకిలీ వైద్యులపై తనిఖీలు చేపట్టి, జగిత్యాల ప్రాంతంలో అక్రమంగా నడుస్తున్న క్లినిక్స్‌పై కేసులు అధికారికంగా తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా. డి. లాలయ్య కుమార్, చైర్మన్ డా. కె. మహేష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎన్ ఎం సి చట్టం 34,54 ,టిఎస్ఎంపిఆర్ చట్టం 22, బిఎన్ఎస్ చట్టం 18,19 ప్రకారం సంబంధిత పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ తనిఖీ అధికారి డా. టి.కిరణ్ కుమార్ , విజిలెన్స్ ఆఫీసర్ రాకేష్ నేతృత్వంలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 1) ఎఫ్ ఐ ఆర్ నెం: 319/2025 %-% అడుల గణేష్, విద్యానగర్, బైపాస్ రోడ్, చాణక్య హైస్కూల్ సమీపంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతుండగా కేసు నమోదు చేశారని తెలిపారు.

2) ఎఫ్ ఐ ఆర్ నెం : 320/2025 – రాజారామ్, ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో వినాయక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతుండగా కేసు నమోదు కేసు నమోదు చేశారని తెలిపారు.

3) ఎఫ్ ఐ ఆర్ నెం : 321/2025 -ఎం.డి. అజామ్, ఉస్మాపుర, తీనా?నీ లో ప్రజాధవాఖాన నడుపుతుండగా కేసు నమోదు చేశారని తెలిపారు.

4) ఎఫ్ ఐ ఆర్ నెం : 322/2025 – అమానుల్లా ఖాన్, మిషన్ కాంపౌండ్ సమీపంలో భారత క్లినిక్ నడుపుతుండగా కేసు నమోదు చేశారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ లాలయ్య, చైర్మన్ మహేష్ కుమార్ దాడులు ఆర్ఎంపీ పిఎంపీ క్లినిక్స్ పై జరిపారు. ఇష్టా రాజ్యంగా యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్ పేషెంట్ లకు ఇస్తున్నట్టు తెలిపారు. లింగనిర్ధారణకు, అబార్షన్లకు వెనుకాడరు అని తెలిపారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నకిలీ వైద్యులు గతంలో వార్డ్ బాయ్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, కంపౌండర్లు గా పనిచేసి ఇప్పుడు ఆర్ఎంపీ గా చెలామని అవుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. తనిఖీలలో వీరు యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్ లాంటి మందులను చట్టవిరుద్ధంగా రాసి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు.కొన్ని చోట్ల ఈ నకిలీలు లింగ నిర్ధారణ పరీక్షలు, గర్భవిచ్ఛిత్తి వంటి అక్రమదందాలు కూడా పాల్పడుతున్నాడని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా .నరేశ్ కుమార్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కట్టుబడి ఉంది అని ఈ రకమైన నకిలీ వైద్యులు అక్రమంగా ఇంజెక్షన్స్ లాంటివి చేస్తే సమాచారం వెంటనే వాట్సాప్ నంబర్ 91543 82727 కి పంపించగలరని తెలిపారు. సమాచారంఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ తెలియ చేశారు.

## ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు దుర్గాప్రసాద్

- హెడ్మాస్టర్లు పాఠశాల బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి
- జిల్లా విద్యాధికారి కె. రాము, కరీంనగర్ జిల్లా డైట్ ప్రిన్సిపల్ మొండయ్య, ఏపీవో రమణ



**జగిత్యాల బ్యూరో (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో రెండవ దశలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాలు జగిత్యాల లోని వాల్మీకి ఆవాసం, గొల్లపల్లి ,ఎండపల్లి, వెల్గటూర్, ధర్మపురి మండలాల్లో ప్రాథమిక స్థాయిలో బోధించుచున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

హెడ్మాస్టర్లు పాఠశాల బాధ్యతను పూర్తిగా నిర్వర్తించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తూ, ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు కార్యోన్ముఖులను చేయాలని సకాలంలో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇట్టి శిక్షణలో నేర్చుకున్నటువంటి, అదేవిధంగా ఇతరుల ద్వారా పంచుకున్న కొత్త విషయాలను విద్యార్థులందరికీ పాఠశాలల్లో అమలు చేస్తూ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మించేలా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ బలోపేతం చేయాలని, విద్యార్థులకు ఎట్టి అసౌకర్యం లేకుండా కొత్త కొత్త టీచింగ్ ప్రాక్టీస్ ద్వారా విద్యను అందించాలని సూచించారు. అనంతరం గొల్లపల్లి మండలంలోని చిలువకోడూరులో స్వశక్తి మహిళల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యంగా, చక్కగా ,సకాలములో దుస్తులు కుట్టి బడులు తెరిచే నాటికి ముందుగానే అందించాలని, పలు ప్రశ్నలు వేసి మహిళలకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, కరీంనగర్ జిల్లా డైట్ ప్రిన్సిపల్ మొండయ్య, కోఆర్డినేటర్లు, ఏపీవో రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తెలియకుండా పోలాల్లో మట్టి తవ్వకాలు



**సూర్యాపేట** ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ నియోజకవర్గం లో కాంట్రాక్టర్ల దౌర్జన్యం కొనసాగుతుంటూ రైతులు ఆరోపించారు. -నేరేడుచెర్ల సమీపంలో రైతులపై కాంట్రాక్టర్ ప్రతాపం చూపించాడు. రైతుల అనుమతి లేకుండా అక్రమంగా ఆరు అడుగుల మేర భారీ యంత్రాలతో పొలాల నుండి మట్టిని తరలించారు. ప్రశ్నించిన రైతులను మీ ఇష్టమున్న చోట చెప్పుకోండని కాంట్రాక్ట్ సిబ్బంది అంటున్నారు. అన్నదాతలు లబోదిబోమంటున్నారు. కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా మట్టిని తరలిస్తున్నారు. విషయం తెలుసుకొని మరుసటి రోజు వెళ్ళిన రైతులకు సొంత పొలాల్లో భారీ కందకాలు దర్శనం ఇచ్చాయి. పూడ్చేందుకు ఒక్కో రైతుకు రెండు లక్షల పైనే వ్యయం అవుతుందని అంచనా. పాత నేరేడుచెర్ల నుండి దుపాడ్ వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. నిబంధనల ప్రకారం మట్టిని కొనుగోలు చేసి తరలించాల్సిన కాంట్రాక్టర్, రైతుల పోలాలనుంచి మట్టిని తరలించాడు.

## డీజేటీ హైకా ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్

**అమరావతి** ప్రముఖ విద్యుత్ వాహనాల ఉత్పత్తుల తయారీ సంస్థ డీజేటీ హైకా ఆధ్వర్యంలోని అధునాతన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాను ప్రోత్సహించే దిశగా ఒక అద్భుతమైన అడుగు ఇది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీజేటీ హైకా అభివృద్ధి చేసిన 60 కిలోవాట్ డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 240 కిలోవాట్ డీసీ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ మెషిన్, 3.3 కిలోవాట్, 7.4 కిలోవాట్ ఏసీ ఛార్జర్లను రాష్ట్రంలో ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు. విద్యుత్ వాహనాలు(ఈవీ) శబ్ద, వాయు కాలుష్యాలను తగ్గించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో సమాజం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఆధారిత వాహనాల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. మనం నివసించే పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవడమే కాకుండా, స్వచ్ఛమైన సాంకేతికత, పర్యావరణహిత ఇంధనాన్ని ప్రోత్సహించాలని మంత్రి డా. శ్రీనివాస్ కోరారు. తద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు.దేశీయంగా ఈవీ విస్తృతిని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సబ్సిడీలు, ప్రోత్సాహకాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. ఈ సహకారం వినియోగదారులు, వ్యాపారులు పర్యావరణహిత వాహనశ్రేణి వైపు మారడాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

**పలు రాష్ట్రాలతోపాటు ఏపీలోనూ..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీజేటీ హైకా సంస్థ ఈవీ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల అతిపెద్ద తయారీదారుగా అవతరిస్తోందని మంత్రి డా. కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విశాఖపట్నంలో పరిపాలనా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, రాష్ట్రమంతటా సేవలను విస్తరిస్తోందని వివరించారు. డీజేటీ హైకా ఇప్పటికే హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు సహా దేశంలోని పలు ఇతర ప్రాంతాలలోనూ ఈవీ చార్జింగ్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చిందని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో తన పరిధిని విస్తరిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల ఎంటర్ప్రైజెస్ అధినేత యడ్ల పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం నుంచి కొత్త విమాన సర్వీసులు

**విజయవాడ** గన్నవరం విమానాశ్రయం లో ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ చైర్మన్ ఎంపీ బాలశౌరి, వైస్ చైర్మన్ ఎంపీ కేశినేని శివనాథ్, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు, కలెక్టర్ లక్ష్మీశా తదితరులు పాల్గోన్నారు.

విజయవాడ ఎంపి కేశినేని శివనాద్ మాట్లాడుతూ గన్నవరం ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎయిర్పోర్ట్ అభివృద్ధి పనులపై సమీక్షించాం. భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్పై చర్చించి ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు.గన్నవరం విమానాశ్రయం నుంచి కొత్త సర్వీసులు ఏర్పాటు చేస్తున్నాం. గన్నవరం నుంచి దేశ,విదేశాలకు కొత్త సర్వీసులు రాబోతున్నాయి. కొత్త సర్వీసులు పెంచాలి అని ఎయిర్లైన్స్ ను కోరడం జరిగింది. త్వరలో కొత్త టెర్మినల్ ప్రారంభం అవుతుంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల టెర్మినాల్ పనులు లేట్ అయింది. ఎయిర్పోర్ట్ లో 12 డిజైన్స్ మార్చాం. కూచిపూడి నృత్య భంగిమలు, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గన్నవరం ఎయిర్పోర్ట్ డిజైన్ ఉండబోతుందని అన్నారు.



### కాంతార 1 విడుదల వాయిదాపై

# క్లారిటీ ఇచ్చిన టీమ్

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. ఈ సినిమా 2022లో రిలీజై బ్లాక్?బస్టర్? హిట్?గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా వస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వాయిదా పడుతుందన్న వార్తలు కొన్నిరోజులుగా వైరలవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌లో జరిగిన పలు సంఘటనల వలన వాయిదా వేస్తున్నట్లు సోషల్ మీడియాలో ట్రెండింగ్ కూడా నడిచింది. అయితే తాజాగా ఈ వార్తలపై చిత్రబృందం స్పందించింది. వాయిదా వార్తలను ఫేక్ అని ప్రకటించిన చిత్రయూనిట్ అనుకున్న సమయానికే అక్టోబరు 2న ఈ సినిమాను విడుదల చేస్తామని వెల్లడించింది. చిత్రయూనిట్ మొదట ప్రకటించిన తేదీ ప్రకారమే.. షెడ్యూల్స్ పూర్తి చేస్తున్నామని, తమ ప్రణాళికలకు తగినట్లే షూటింగ్ జరుగుతోందని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రం అక్టోబర్ 2న థియేటర్లలో విడుదలవుతుందని, తమను నమ్మితే వేచి ఉండటం ఎంత విలువైనదో అర్థమవుతుందని పేర్కొంది. సినిమాపై వస్తున్న ఊహాగానాలకు దూరంగా ఉండాలని, అనధికారిక ప్రకటనలను షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టింది. ఇక తొలిపార్టును రూ.16 కోట్లలోపే ముగించిన రిషబ్.. ప్రీక్వెల్ కోసం ఏకంగా రూ.120 కోట్ల బడ్జెట్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఒక్కప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

### మరో బాలీవుడ్ నటికి

# కరోనా పాజిటివ్



దక్షిణాసియాలో కొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పలువురు బాలీవుడ్ ప్రముఖులు కరోనా బారిన పడుతున్నారు. మొన్నటికి మొన్న శిల్పా శిరోద్కర్‌కు కొవిడ్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో బాలీవుడ్ నటి కరోనా బారిన పడ్డారు.హీరోయిన్ నికిత దత్తా కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అ విషయాన్ని నటి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. తనతోపాటు తన తల్లికి కూడా కొవిడ్ సోకినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంట్లోనే క్వారంటైన్‌లో ఉంటూ చికిత్స తీసుకుంటున్నట్లు చెప్పారు. అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కరోనా మహమ్మారి విజృంభిస్తున్నది. ఆసియావ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. హాంకాంగ్, సింగపూర్, చైనా, థాయిలాండ్‌లో కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. భారత్‌లోనూ 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవలే వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా, నాలుగు రోజుల క్రితం శిల్పా శిరోద్కర్ కరోనా బారిన పడిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తనకు కొవిడ్ పాజిటివ్ వచ్చిందని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని.. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సూచించారు.

### తమన్నాపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న

# కన్నడిగులు..



మిల్కీ బ్యూటీ తమన్నా ఒకప్పుడు ఓ వెలుగు వెలిగింది. స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సంపాదించుకుందిం. బాహుబలి చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా కూడా మారింది. ఆ తర్వాత తమన్నా పలు హిందీ చిత్రాలలో కూడా నటించి అలరించింది. అయితే ఇప్పుడు తమన్నాకి క్రేజీ ఆఫర్ దక్కింది. కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ తయారు చేస్తున్న ప్ర శాండల్ సబ్బులతో పాటు ఇతర ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా తమన్నా నియమించారు. ఈ ఒప్పందం రెండేళ్ల కాలానికి కుదరగా, ఇందుకోసం ఆమెకు రూ. 6.2 కోట్ల భారీ మొత్తం చెల్లించనున్నట్లు తెలుస్తుంది. అయితే తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేయడం పట్ల కన్నడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కన్నడలో ఇంత మంది స్టార్స్ ఉండగా, ఆమెని ఎంపిక చేయడం పట్ల కన్నడిగులు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటక భారీ, మధ్యతరహా పరిశ్రమల మంత్రి ఎం.బి. పాటిల్ రియాక్ట్ అయ్యారు. తనకు కన్నడ పరిశ్రమపై గౌరవం ఉంది, కాని కేఎస్‌డిఎల్ సంస్థ తమ ఉనికిని దేశ వ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యం పెట్టుకుంది. అందుకే తాము పాన్ ఇండియా సెలబ్రిటీని ప్రచారకర్తగా పెట్టామని అన్నారు. తమన్నా ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ చిత్రాలలో నటిస్తుంది. జాతీయ స్థాయిలో ఆమెకి గుర్తింపు ఉంది కాబట్టి అలాంటి వ్యక్తిని బ్యాండ్ అంబాసిడర్‌గా పెట్టుకుంటే తమ ప్రొడక్ట్‌ని మరింత విస్తరించవచ్చు. తమన్నా హై ప్రొఫైల్ బ్యూటీ, స్కిన్ కేర్ బ్రాండ్‌లకి బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా పని చేశారు. తనకి అనుభవం ఉంది కాబట్టి ఆమె ద్వారా దక్షిణాది రాష్ట్రాలకి వ్యాప్తి చేయవచ్చు. మార్కెటింగ్ నిపుణుల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ద్వారానే తమన్నాని ఎంపిక చేశాం అని వివరణ ఇచ్చారు. తమన్నా ఈ మధ్యకాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది అనే చెప్పాలి. తెలుగు, తమిళ్ తో పాటు బాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తూ అలరిస్తుంది. తెలుగులో రీసెంట్ గా ఓదెల 2 సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో తమన్నా అఘోర పాత్రలో కనిపించి మెప్పించింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలో స్ట్రీమ్ అవుతుంది. ఇక పలు వెబ్ సిరీస్‌లలో కూడా తమన్నా నటిస్తూ సందడి

### 'హార్ట్ బీట్ 2'

# సిరీస్ రివ్యూ!



ఈ మధ్య కాలంలో ఫ్యామిలీ ఆడియన్స్ ను ఎక్కువగా ఆకట్టుకున్న సిరీస్ గా హార్ట్ బీట్ కనిపిస్తుంది. మొదటి సీజన్ క్రితం ఏడాది మార్చి 8వ తేదీన మొదలైంది. దఫాల వారీగా ఆగస్టు 23 నాటికి 100 ఎపిసోడ్స్ వదిలారు. మెడికల్ డ్రామా అయినప్పటికీ, లవ్ .. ఫ్యామిలీ ఎమోషన్స్ ను ప్రాధాన్యతనిస్తూ సాగడం వలన ఎక్కువమంది ఆడియన్స్ కి కనెక్ట్ అయింది. అలాంటి ఈ సిరీస్, సీజన్ 2లో భాగంగా 4 ఎపిసోడ్స్ ను స్ట్రీమింగ్ కి తెచ్చింది. కథ: రీనా (దీపా బాలు) వృత్తిపరంగా ముందుకు దూసుకు వెళ్లడానికి సిద్ధమవుతుంది. ఆమెకి దగ్గర కావడానికి అర్జున్ (చారుకేశ్) ప్రయత్నిస్తూ ఉంటాడు. అయితే అతని పట్ల ఆమె కోపం మాత్రం అంతే ఉంటుంది. ఇక తన భర్త 'దేవ్' ధోరణి 'రతి' (అనుమోల్)కి బాధ కలిగిస్తూ ఉంటుంది. ఆమె జాబ్ మానేసి ఇంటిపట్టూనే ఉంటుంది. రీనాకి సంబంధించిన విషయం, ఆ భార్యాభర్తల మధ్య మరింత అగాధాన్ని సృష్టిస్తుంది. తమ తల్లిదండ్రులు ఎప్పటిలా కలిసి ఉండేలా చేయడం కోసం వారి పిల్లలు దివ్య – సిద్ధూ ప్రయత్నాలు చేస్తుంటారు. ఆర్కే హాస్పిటల్లో చక్రం తిప్పడానికి ట్రై చేసిన తేజు, ఉన్న ఉద్యోగం కాస్తా పోగొట్టుకుంటుంది. మరో చిన్న క్లినిక్ లో పనిచేస్తూ ఉంటుంది. అయితే తనకి జరిగిన అవమానానికి ఆమె మనసులోనే రగిలిపోతూ ఉంటుంది. ఆమెతో కలిసి అర్జున్ ని దెబ్బతీయాలనుకున్న మదన్, అర్జున్ కారణంగానే ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడతాడు. రవి సీనియర్ ఫారిన్ వెళ్లడంతో అనిత సీనియర్ కి గుణ దగ్గరవుతాడు. వాళ్లిద్దరూ కలిసి సహజీవనం చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే ఇంటర్న్ గా ఆర్కే హాస్పిటల్లో కమలాసన్ .. కిరణ్ .. నీలోఫర్ జాయిన్ అవుతారు. రతి ప్లేస్ కి చీఫ్ డాక్టర్ గా ప్రీతమ్ వస్తాడు. కొత్తగా వచ్చిన కిరణ్ .. రీనాను చూడగానే మనసు పారేసుకుంటాడు. సమయం దొరికితే చాలు, ఆమెకి దగ్గర కావడానికి ట్రై చేస్తూ ఉంటాడు. మిగతా స్టాఫ్ మాదిరిగానే, రతి తిరిగి వస్తే బాగుంటుందని రీనా భావిస్తుంది. ఆమె కోరిక నెరవేరుతుందా? రతి తన భర్తకు చేరువవుతుందా? అర్జున్ – రీనా మధ్య స్పర్థలు తొలగిపోతాయా? తేజు ఏంచేయబోతోంది? అనేది మిగతా ఎపిసోడ్స్ లో తెలియనుంది. **విశ్లేషణ:** దీపక్ సుందర రాజన్ దర్శకత్వం వహించిన సిరీస్ ఇది. తల్లీ కూతుళ్ల ఎమోషన్స్ ప్రధానంగా నడిచే కథ ఇది. ఇతర ముఖ్యమైన పాత్రల మధ్య లవ్ ట్రాక్ .. వృత్తి పరమైన స్పర్థలు .. అలకలు .. కోపాలు .. ఆటపట్టించడాలు వంటి అంశాలతోనే ఈ సిరీస్ 100 ఎపిసోడ్స్ తో అలరించింది. కథలోని సమస్యలు అన్ని వైపుల నుంచి బలంగా ఉండటం వల్లనే, సెకండ్ సీజన్ కోసం ఆడియన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూశారు. గతంలో ఉన్న సమస్యలనే దర్శకుడు హైలైట్ చేస్తూ వెళుతున్నాడు. కథ .. కథనాలు అదే ఫ్లోతో ముందుకు వెళుతున్నాయి. రాకీ పాత్ర ఎప్పటిలానే కామెడీ టచ్ తో అలరిస్తోంది. కాకపోతే రవి సీనియర్ లేని లోటు కనిపిస్తోంది. కొత్తగా ఎంట్రీ ఇచ్చిన 'నీలోఫర్' పాత్రను హైలైట్ చేస్తారా? లేదంటే 'తేజు' పాత్ర వైపు నుంచి ఏదైనా కొత్త ట్రాక్ ను సెట్ చేస్తారా? అనేది చూడాలి. మొదటి సీజన్ మాదిరిగానే సెకండ్ సీజన్ కూడా అదే రేంజ్ లో అలరించే అవకాశాలైతే పుష్కలంగా కనిపిస్తున్నాయి. **పనితీరు:** కథ .. స్క్రీన్ ప్లే .. పాత్రలను డిజైన్ చేసిన తీరు .. ఆర్టిస్టుల సహజమైన నటన ఈ సిరీస్ కి ప్రధానమైన బలం అని చెప్పాలి. అలాగే ఆయా పాత్రల కోసం ఆర్టిస్టులను ఎంపిక చేసిన విధానం కూడా ఈ సిరీస్ కి కలిసొచ్చింది. ఫస్టు సీజన్ కి ఎన్ని పాత్రలు ఉన్నప్పటికీ, రీనా – తేజు పాత్రలు ప్రధానమైన ఆకర్షణగా నిలిచాయి. ఈ సీజన్ లో కూడా ఈ రెండు పాత్రలు ఎలా తలపడతాయా అనే ఆసక్తి ఆడియన్స్ లో ఉంది.

# బాడీ షేమింగ్ పై ఐశ్వర్య రాయ్ ఘాటు స్పందన!



అంతర్జాతీయ వేదికపై మరోసారి భారత అందాన్ని చాటిచెప్పారు మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నుదుటన సిందూరం ధరించి కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే, కొంతకాలంగా తన శరీరాకృతి, బరువు పెరుగుదలపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలు, ట్రోల్స్‌పై ఐశ్వర్య తాజాగా గట్టిగా స్పందించారు. ఆరాధ్య జన్మించిన తర్వాత ఐశ్వర్య రాయ్ బరువు పెరిగారంటూ గతంలో పెద్ద ఎత్తున చర్చ జరిగిన విషయం తెలిసిందే. పలు సందర్భాల్లో ఆమె బాడీ షేమింగ్‌కు కూడా గురయ్యారు. ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న ఐశ్వర్య, ఇప్పుడు ఆ విమర్శలకు తనదైన శైలిలో సమాధానమిచ్చారు. "నేను బరువు పెరిగితే మీకొచ్చిన సమస్య ఏంటి? కూతురు పుట్టిన తర్వాత నేను బరువు పెరిగానా లేక ఒంటికి నీరు పట్టిందా అనే దానిపై మీకెందుకంత ఆసక్తి? అది నేను చూసుకుంటాను కదా," అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన బరువు తనకు ఎప్పుడూ సమస్య కాదని, ప్రస్తుతం తాను సంతోషంగా తన కుమార్తెను చూసుకుంటున్నానని ఐశ్వర్య స్పష్టం చేశారు. "నా బరువుతో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కావాలంటే రాత్రికి రాత్రే బరువు తగ్గించుకోగలను. కానీ నాకు ఆ అవసరం ఇప్పుడు లేదు. ప్రస్తుతం నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎవరు ఏమనుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు," అని ఆమె తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా, కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య సిందూరంతో కనిపించడంపై సోషల్ మీడియాలో భిన్నమైన చర్చ జరుగుతోంది. 'ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా ఆమె అలా సిందూరం పెట్టుకున్నారంటూ కొందరు పోస్టులు పెడుతున్నారు.

# పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూల్ (ప్రశ్న న్యూస్) విధులలో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. డాభాల్లో మద్యం, ఒపెన్ డ్రింకింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాల పై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలపాలను ప్రోత్సహిస్తే ఎస్పీ గారి స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగి దాడులు చేస్తాయన్నారు. పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు. మెజిస్ట్రేట్ లను కలిసి పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తుల పై డిస్పీ స్ధాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్ళినప్పుడు రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఒక్కరి ప్రాణం కాపాడినా వారి కుటుంబాన్ని కాపాడటమేనన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్ పలు రకాల సైబర్ మోసాలతో ప్రతి రోజు కు రాష్ట్ర వ్యాప్తంగా కోటి రూపాయల వరకు ప్రజలు సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారన్నారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులను చేధించాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## - వరంగల్ ఎంపీ కడియం కావ్య

- హనుమకొండ జిల్లా పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన
- కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు




**హనుమకొండ( ప్రశ్న న్యూస్ )** రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు.

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలువలను శుభ్రపరచాలి :ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్) వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న కాలువలను మున్సిపల్ సిబ్బంది వెంటనే శుభ్రపరచాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. గతంలో వర్షాకాలంలో నీళ్లు ఇళ్లలోకి చేరటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, మురుగు నీరు నిలబడకుండా, సిల్టేషన్ తొలగింపు పనులు ప్రారంభించాలన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని పరిష్కరించవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల్ని పరిష్కరించటమే తన ధ్యేయం అని, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయము తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రాష్ట్రంలో కొన్ని కరోనా కేసులు నమోదు అయ్యాయని దానిని దృష్టిలో ఉంచుకొని, ప్రజలు వ్యక్తిగత దూరం పాటిస్తూ, అవసరమయిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్ రెడ్డి %ద% కో ఇష్టానుసారం దోచుకుని తిని నేడు ప్రజల ముందు కళ్ళు ఆర్పకుండా అబద్ధాలు చెప్పే ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అని, ఆయనను ఎవరూ విశ్వసించరని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల రవాణా,ఉత్పత్తి విక్రయాలపై ప్రత్యేక నిఘా: ఎస్పీ మహేష్ బి. గితే

## - నకిలీ విత్తనాలు ఉత్పత్తి,అమ్మేవారిపై,రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు, పి.డి.యాక్ట్ నమోదు



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా, రవాణా, ఉత్పత్తి చేస్తున్నట్లు సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు,రైతులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై జిల్లా పోలీసులు సిద్ధంగా ఉందని నకిలీ విత్తనాల సరఫరా, ఉత్పత్తి, అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ శాఖ,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో తరచు తనిఖీలు చెప్పట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి పోలీస్, వ్యవసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారియెక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మిన, రవాణా చేసే వ్యక్తుల పై క్రిమినల్ కేసులు, పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ, పోలీసు అధికారులు పై ఉంటుందని,జిల్లా పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ లపై నిఘా ఉంచి ఆకస్మిక తనికిలు చేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అడ్డుకట్ట వేయడం జరుగుతుందని,రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ తెలియజేశారు.

# ధర్పల్లి మండల తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శాంత



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ధర్పల్లి మండల కేంద్రంలో కొత్త తాసిల్దార్ గా శాంత శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు. దీంతో కార్యాలయం సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపదలో అండగా..! బాధిత కుటుంబానికి మద్దతుగా ఎమ్మెల్యే సత్యం..!!



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ గురువారం కరెంట్ షాక్తో దుర్మరణం పాలయ్యారు. ఈ విషాద ఘటనపై స్పందించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మేరకు శు క్రవారం రూ.50 వేలు విలువగల నష్టపరిహారం చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.స్థానికంగా ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాకుండా,ఆపద సమయంలో ఓ పెద్ద కుమారుడిగా ఆయన ప్రవర్తించిన తీరు స్థానికులను ఆకట్టుకుంది.

# రాజీవ్ యువ వికాసం పథకం ఇంటర్వ్యూలు: మున్సిపల్ కమిషనర్ స్పందన

## - 2025 మే 24 తేదీ నుండి 26 వరకు



**జగిత్యాల బ్యూరో (ప్రశ్న న్యూస్)** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్? యువ వికాసం పథకం లబ్దిదారులు 2025 మే 24 తేదీ నుండి 26వ తేదీ వరకు ఈ క్రింద తెలిపిన ధృవీకరణ పత్రాలతో జగిత్యాల మున్సిపల్ కార్యాలయం నందు ఇంటర్వ్యూ కు హాజరు కావాలని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన ఒక ప్రకటనలో తెలిపారు.మే 24 తేదీన ఎస్టి, ఈబిసి, మైనారిటీ, క్రిస్టియన్, మే 25వ తేదీన ఎస్సి, మే 26 న బిసి లకు ఇంటర్వ్యూ నిర్వహించబడును అని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు ఫారం, ఆధార్, రేషన్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతా, పాన్ కార్డు, 2 ఫోటోలు మొదలగు ధృవీకరణ పత్రాలతో జగిత్యాల మున్సిపల్ కార్యాలయం నందు పైన తెలిసిన తేదీల్లో ఇంటర్వ్యూ కు హాజరు కావాలని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన తెలిపారు.

## బోయిన్ పల్లిలో ముగ్గురు పిల్లలతో

# తల్లి అదృశ్యం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సమాజంలో ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు తమ రియల్ ప్రపంచాన్ని మరిచిపోయారు.ఉమ్మడి కుటుంబంలో మజానే మర్చిపోయారు.చిన్న చిన్న గొడవలకు దూరంగా ఉండటం,కొన్ని రోజుల తర్వాత విడాకులకు దరఖాస్తు చేసుకోవడం పరిపాటైపోయింది.కొంతమంది అయితే పెళ్లైన కొన్ని రోజులకే పంచాయతీ పెట్టాల్సిందే అంటున్నారు.మరికొందరు మాత్రం వారి రూటే సపరేట్ అంటూ "ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు"అన్న సినిమా స్టైల్ గా గప్ చుప్ గా రెండిళ్లు పూజారిగా దూసుకుపోతున్నారు.దొరితే గొడవలు పెద్దగై విడాకులకు నల్లకోర్టులనుఆశ్రయిస్తున్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ బోయిన్ పల్లి పిఎస్ పరిధిలో అనిత అనే వివాహిత తన ముగ్గురు పిల్లలతో కలిసి అదృశ్యం కావడం కలకలం రేపింది.తన భర్త వేరే మహిళతో ఉంటున్నాడని అనుమానంతో భర్తతో గొడవపడి పిల్లలను తీసుకొని అనిత ఇంటి నుండి వెళ్లిపోయినట్లు బోయిన్ పల్లి పోలీసులు తెలిపారు.ఓల్డ్ బోయిన్ పల్లిలోని బృందావన్ కాలనీలో చెంచయ్య అనిత దంపతులు తమ పిల్లలైన లక్ష్మి మానస,ధనుష్,అమీన లతో కలిసి ఉంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.గత నాలుగు నెలల నుండి చెంచయ్య కోటేశ్వరి అనే వేరొక మహిళతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడనే అనుమానంతో చెంచయ్య అనితల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో అనిత తన భర్త ప్రవర్తనకు విసిగిపోయి పిల్లలతో కలిసి అదృశ్యమైనట్లు తెలిపారు. తన తండ్రి ప్రవర్తన సరిగా లేదని పెద్ద కుమార్తె లక్ష్మి ప్రసన్న బంధువులకు చెప్పారు.చెంచయ్య తన భార్య పిల్లల గురించి బంధువులను ఆరా తీసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.చివరికి అనిత సోదరిని చెంచయ్య అడగడంతో అనుమానం వచ్చి ఇంటికి వచ్చి చూడగా అనిత పిల్లలు కనిపించకపోవడంతో ఆమె బోయిన్ పల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.బోయిన్ పల్లిలో జరిగిన ఈ సంఘటననే ఓఉదాహరణ.నగరంలో మూడు కమీషనర్ రేట్ పరిధిలో లేక్క లేని ఫ్యామిలీ కేసులు నమోదు అవుతున్నాయి. నగరంలో ఇలాంటి కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నందుకు "ఉమెన్ పోలీస్ స్టేషన్లు"కౌన్సెలింగ్ సెంటర్లుగా ఉన్న కూడా ప్రజల్లో మార్పులు రాకపోవడంతో విడాకులతో "రాం రాం"అంటూ ఎడ మోహం పెడ మోహంగా విడిపోతున్నారు.

# నేడు కరెంటు సరఫరాకు అంతరాయం



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి ఫీడర్, దూలపల్లి ఫీడర్ కింద శనివారం రోజున ఉదయం, మధ్యాహ్నం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ కె విజయకుమార్ తెలిపారు. చెట్ల నరికివేత కార్యక్రమంలో భాగంగా గుండ్ల పోచంపల్లి 11 కెవి ఫీడర్ కింద ఉదయం 9 నుండి 11 గంటల వరకు, దూలపల్లి11 కెవి కింద మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ విజయకుమార్ తెలిపారు. దీనివల్ల దూలపల్లి ఫీడర్ కింద డి ఆర్ఎస్ స్కూల్ ప్రాంతం , గుండ్ల పోచంపల్లి ఫీడర్ కింద దూలపల్లి రోడ్డు, గుండ్ల పోచంపల్లి గ్రామం, ఇంటిగ్రిటీ హోమ్స్ కు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని , ఇందుకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ విజయకుమార్ కోరారు.

## రాజ బొల్లారంలో బీహార్

# రాష్ట్ర సర్పంచుల బృందం పర్యటన

## - రాజ బొల్లారం కార్యదర్శి పై ప్రశంసల జల్లులు



**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** గ్రామపంచాయతీల సందర్శనలో భాగంగా బీహార్ రాష్ట్రానికి చెందిన సర్పంచులు మేడ్చల్ జిల్లా రాజ బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించారు. ఎన్ ఐ ఆర్ డి సంస్థ ద్వారా బీహార్ కు చెందిన సర్పంచుల బృందం రాజ బొల్లారం గ్రామపంచాయతీ



పరిధిలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనంలను వైకుంఠధామంల ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయితీల అభివృద్ధిపై అధ్యాయం చేయడానికి ఎన్ ఐ ఆర్ డి సమస్త ద్వారా రాజ బొల్లారంలోని గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధిని పరిశీలించడానికి రావడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామ పంచాయతీలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శిని అభినందించారు. తెలంగాణలో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలను బీహార్ రాష్ట్రంలో అమలు చేస్తామని సర్పంచులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్ రాష్ట్ర సర్పంచుల బృందం తో పాటు ఎంపీడీవో వసంతలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ వినూత్న రెడ్డి, గ్రామ కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న

# ఏసీపీ లపై చర్యలు తీసుకోండి

**- అధికారుల అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వ వైఫల్యమే**

**- కెసిఆర్ పాలనలో పెంచి పోషించిన అవినీతిని అక్రమాలను రేవంత్ సర్కార్ కట్టడి చేసేనా.?**

**- టౌన్ ప్లానింగ్ అధికారులకు డ్యూటీ కంటే లంచాలు దండుకోవడమే లక్ష్యంగా మారింది**

**- అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోరా**

**- ఏసిపి సెక్షన్ ఆఫీసర్ చైన్ మెన్ లు అవినీతి అక్రమాలలో కీలకంగా మారారా.?**




ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
23 May 2025 - Page 8
https://epaper.prajaprashna.com/clip/47336

రెండు సంవత్సరాల తర్వాత
అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- అక్రమ నిర్మాణాలను ఎప్పటికైనా కూల్చివేస్తాం డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు
- నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేయండి తేడా వస్తే చర్యలు తప్పవు ఏసిపి
- రెండు సంవత్సరాల తర్వాత అయినా ఏసీపి బాల శ్రీనివాస్ స్పందించడం సంతోషం
- గత టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది లంచాల దాహంతోనే అక్రమ నిర్మాణాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని జిహెచ్ఎంసి లో అనేక ఫిర్యాదులు వస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపిన స్పందించని అధికారులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక అక్రమ నిర్మాణాల పై తూతూ మంత్రంగా స్పందిస్తున్నారంటే మున్సిపల్ కమిషనర్ కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు దిశా నిర్దేశ చేశారా.? సికింద్రాబాద్ డివిజన్లో రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు చేసిన స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పుడు స్పందించి అక్రమ నిర్మాణం అని కూల్చివేస్తున్నారంటే అనుమతులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులకు, చైన్ మాన్ లకు నిర్మాణం చేపట్టేటప్పుడు ఆ నిర్మాణం పై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు, ఇప్పుడు అక్రమ నిర్మాణం అని అధికారులు ఆ భవన నిర్మాణాన్ని కూల్చివేస్తున్నారంటే నిర్మాణం చేస్తున్న సమయంలో ఉన్న ఏసీపి, సెక్షన్ ఆఫీసర్ అధికారుల పై ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకోదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా గ్రేటర్ హైదరాబాద్ లో అనేక నిర్మాణాలు అక్రమంగా నిర్మిస్తున్నారని ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు చాలా ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన నిర్మాణాన్ని అధికారులు ఇప్పుడు కూల్చివేస్తున్నారంటే ఇన్ని రోజులు అధికారులు కళ్ళు ఉండి చూడలేదా లేక కాసుల కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారా అనే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని అధికారులకు పదేపదే తెలిపిన అధికారులు మాత్రం ఎక్కడా స్పందించడం లేదని అక్రమ నిర్మాణాలపై ఎన్నో ఫిర్యాదులు చేసిన ఫిర్యాదులను చెత్త బుట్టలో వేస్తున్నారని, ఆర్టిఏ ద్వారా అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని, ఇప్పుడు అక్రమ నిర్మాణమని ఆ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల్లారా ఇంతకుముందు ఉన్న జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ లకు ఈ అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని,హైడ్రా ప్రభుత్వ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీర్చుకుంటున్నారో, అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినందుకు కేసులు నమోదు చేయాలి. రాజకీయ నాయకుల కనుసైగల్లో గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే ఎంతటి వారినైనా శాఖ పరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికితే వాళ్లని శాశ్వతంగా ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలి అలాంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఇంజనీరింగ్ బి కేటగిరి నోటిఫికేషన్ రాకుండానే

### బిటెక్ అడ్మిషన్ అమ్ముకుంటున్న కళాశాల ల గుర్తింపును రద్దు చేయాలి

### ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రతి ఏటా ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ బి కేటగిరి నోటిఫికేషన్ రాకుండానే బిటెక్ అడ్మిషన్ లు అమ్ముకుంటూ వందల కోట్లు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం దండుకుంటుందని వారి పైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి, వైస్ చైర్మన్ ఇటుకల పురుషోత్తం లను కలిసి వినతి పత్రం అందజేసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకుండా, బీటెక్ కౌన్సిలింగ్ తేదీలు రాకముందే ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం బి కేటగిరి ద్వారా బీటెక్ సీట్లను అమ్ముకుంటూ వందల కోట్లు దండుకుంటూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని, అధ్యాపకులు లేకుండా కాలేజీ నడిపిస్తున్నారు. వీరిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్ లకు కోరడం జరిగింది.

## లంచాల కోసమే డ్యూటీ చేస్తున్న

# టౌన్ ప్లానింగ్ అధికారులు

**- సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలో ఏసీబీ దాడులు**

**- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విఠల్ రావు**

**- సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఏసీపీ ల లంచాల దోపిడీ**

**- అక్రమ సొమ్ముతో కోట్లకు పడగలెత్తుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చైన్ మెన్ లు**

**- బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిసిపి పై చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలని కలలు కంటారు. గృహనిర్మాణం ఖర్చు లక్షల్లోనే ఉంది. అయితే దానికి అనుమతులు ఇచ్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు జనాలను జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నారు. ఇంటి నిర్మాణం ఒక వంతైతే బ్యాంకు లోన్లు జీహెచ్ఎంసీ అనుమతులు కోసం బిల్డింగ్ కట్టుకోవాలనుకొనే వారు లక్షల మేరకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితులు దాపురించాయి. సికింద్రాబాద్ జోన్ జిహెచ్ఎంసీ కార్యాలయంలో ఓ అవినీతి అధికారి భరతం పట్టారు ఏసీబీ అధికారులు, బిల్డింగ్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటే లంచం డిమాండ్ చేశారు అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విఠల్ రావు. రెండు బిల్డింగ్ల నిర్మాణానికి ఎన్ఓసి ఇవ్వడానికి రూ. 8 లక్షలు డిమాండ్ చేశారు. మొదటి విడతలో 4లక్షల రూపాయలు తీసుకొని మరో నాలుగు లక్షల రూపాయలు ఇస్తేనే ఎన్ఓసి ఇస్తానని చెప్పిన విఠల్ రావు చెప్పడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు అంత ఇచ్చుకోలేనని చెప్పినా ఆఫీసర్ విఠల్ రావు ఎన్ఓసి ఇవ్వకపోవడంతో ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ కు ఫిర్యాదు చేశారు. వెంకట్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు వలవేసి జోనల్ కార్యాలయంలోని అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విట్టల్ రావును పట్టుకున్నారు.

**- మూడు ప్రదేశాల్లో ఏకకాల దాడులు**

ఈ వ్యవహారంలో విఠల్ రావు కార్యాలయం, నివాసంతో పాటు సంబంధిత ఇతర ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు మూడు చోట్ల దాడులు నిర్వహించారు. దర్యాప్తును ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలో చేపట్టారు. విఠల్ రావు ఆదాయం, అతని పేరు మీద ఉన్న ఆస్తులు, సంబంధిత లావాదేవీలు అన్నింటిపై అధికారులు సమగ్ర విచారణ జరుపుతున్నారు.

### బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులపై దాడులు చేయాలి

సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న సర్కిల్ లలో టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, డీసీపీలు, సెక్షన్ ఆఫీసర్లు, చైన్ మెన్ లు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇక బేగంపేట సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది భారీగా లంచాలు దండుకొని కోట్లకు పడగలెత్తారు.

ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ అక్రమ నిర్మాణ దారుల నుండి కోట్లు దండుకుంటున్నారు డిసిపి సుస్మిత. అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారని చివరికి ఆర్టిఐ సమాచారాన్ని కూడా తప్పుగా ఇవ్వడం చేస్తున్నారంటే డీసీపీ సుస్మిత ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు అర్థం చేసుకోవచ్చు లేక బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నారు ఆమెకే తెలియాలి ఆమెపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి.

బేగంపేట సర్కిల్ పరిధిలో ఉన్న అధికారులు చైన్ మెన్ లపై ఏసీబీ దాడులు నిర్వహించాలని జిహెచ్ఎంసి సంస్థను ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమతులు లేకుండా

# పాఠశాల ఏర్పాటు

**- అంబర్ పేట డివిజన్ అహ్మద్ నగర్ లో ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాల ఏర్పాటు చేస్తే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు**

**రాజకీయ నాయకుల అండదండలు ఉంటే అనుమతులు లేకుండా పాఠశాల ఏర్పాటు చేసుకోవచ్చా.?**






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట డివిజన్ లో అహ్మద్ నగర్ విద్యాశాఖ అధికారుల అనుమతి లేకుండా యూనిసెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని ఇన్స్పైరింగ్ యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు పాక నవీన్ బాబు డిప్యూటీ ఈవో ఫాతిమా కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాక నవీన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అంబర్ పేట్ మండలంలో పాఠశాలలు నిర్వహిస్తున్నారని రాజకీయ నాయకులు అండదండలు ఉంటే ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాల ఏర్పాటు చేసుకోవచ్చా అని ప్రశ్నించారు. ఒక పాఠశాలకు అనుమతులు తీసుకొని బ్రాంచీలుగా అదే అనుమతితో ఎన్ని పాఠశాలలైన నెలకొల్పావచ్చా అని ప్రశ్నించారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలో తరగతి గదులను నిర్మిస్తున్నారని, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, గల్లీకో పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారని, ప్లే స్కూల్ ల పేరుతో పాఠశాలలను నిర్వహిస్తున్నారని, ప్లే గ్రౌండ్ లేకుండా ప్లే స్కూల్ ను ఎలా నిర్వహిస్తారని అలాంటి పాఠశాలల పై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, ప్రైవేటు పాఠశాలలో ఫీజులను ఇష్టమొచ్చినట్టుగా వసూలు చేస్తున్నారని ప్రభుత్వం చెప్పిన విధంగా ఫీజులు ఏ పాఠశాలలో తీసుకోవడం లేదని మండిపడ్డారు. స్కూళ్లు రీ ఓపెన్ అయ్యాయి అంటే కిరాణా షాపుల వల్లే పాఠశాలలో టై, బెల్టు, బుక్స్, తమ పాఠశాలలో కొనాలని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని, ప్రభుత్వం నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు ఏర్పాటు చేసిన విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల అండదండలతో ఒక స్కూల్ పర్మిషన్ తో బ్రాంచ్లుగా అదే పేరుతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారని ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసే పాఠశాలలో తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ, ఆటస్థలం, పిల్లలకు సరిపడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఇస్తారాజ్యంగా పాఠశాల ఏర్పాటు చేస్తున్నారని ఇకనైనా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలలు ఏర్పాటు చేస్తే ఆ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588